ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు తొలగిస్తాం : ఆర్‌డిఒ

కాళ్ల: ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టినవారు తక్షణమే ఖాళీ చేయాలని భీమవరం ఆర్‌డిఒ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పెదఅమిరంలో మత్స్య శాఖకు చెందిన ఇరిగేషన్ కాలువ పోరంబోకు భూమిని ఆయన గురువారం పరిశీలించారు. ఇరిగేషన్ కాల్వ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించాలని ఇంటి యజమానులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఇంటి స్థలంతోపాటు గృహ నిర్మాణ సంస్థ నుంచి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు రుణ సదుపాయం ప్రభుత్వం నుంచి అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. తమకు ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాన్ని చూపించాలని, ప్రభుత్వం నుంచి కొంత సొమ్ము ఇప్పించాలని ఇంటి యజమానులు ఆర్‌డిఒను కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ జి.సుందర్‌సింగ్, ఎంపిడిఒ జి.స్వాతి, ఇఒపిఆర్‌డి ఎంవి.భాస్కరరావు, విఆర్‌ఒలు మణికుమార్, హరికుమార్, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి డి.సునీల్‌రాజు, విఆర్‌ఎలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రల ఆకలి కేకలు..!

చాలీచాలని జీతంతో అవస్థలు

నెలకు రూ.15 వేలు వేతనం.. చేతికొచ్చేది రూ.13,080

పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగని జీతాలు

కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేక నిర్వేదం

రెండు జిల్లాల్లో దాదాపు 135 మంది ఆరోగ్యమిత్రలు

ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్టును బీమాలోకి మారిస్తే పరిస్థితిపై ఆందోళన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రెండు జిల్లాల్లో దాదాపు 38 లక్షల మంది జనాభా ఉన్నారు. ఏలూరు జిల్లాలో 107 ఆసుత్రుల్లో ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా ఆరోగ్య సేవలు అందుతుండగా, వీటిలో 31 ప్రయివేటు ఆసుపత్రులు ఉన్నాయి. పశ్చిమలో 73 నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉండగా, 23 వరకూ ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆరోగ్య సేవలు అందుతున్నాయి. రెండు జిల్లాల్లో దాదాపు 135 మంది ఆరోగ్యమిత్రలు నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో పని చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దసంఖ్యలో వీరు ఉన్నారు. ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ అమలులో అత్యంత కీలక పాత్ర ఆరోగ్యమిత్రలదే. రెండు జిల్లాల్లో ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా జరిగే శస్త్ర చికిత్సలు నెలకు దాదాపు ఎనిమిది వేల వరకూ ఉంటున్నాయి. ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా సేవలు పొందేవారంతా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. వైద్యఖర్చులు పెరిగిపోవడంతో గుండె, కిడ్నీ, కేన్సర్ వంటి అనేక పెద్ద రోగాలకు ఆరోగ్యశ్రీనే సామాన్యులకు ఆసరాగా ఉంటుంది. ఈ పథకం సక్రమంగా అమలు చేయడంలో ఆరోగ్యమిత్రల కృషి ఎంత చెప్పినా తక్కువే. రోగి ఆసుపత్రికి చేరినప్పటి నుంచి తిరిగి ఇంటికి వెళ్లే వరకూ నిరంతరం ఆరోగ్యమిత్రలు పర్యవేక్షిస్తుంటారు. దరఖాస్తు నుంచి డిశ్చార్జి వరకూ పెద్ద ప్రక్రియనే నడుస్తోంది. రోగుల ఆరోగ్యం కోసం పాటుపడే ఆరోగ్యమిత్రలకు ప్రభుత్వం ఇస్తున్న జీతం గురించి తెలిస్తే అవాక్కవ్వాల్సిందే. ఆరోగ్యమిత్రలకు నెలకు రూ.15 వేలు జీతం ఇస్తున్నారు. కటింగ్‌లు పోను చేతికందే జీతం కేవలం రూ.13,080 మాత్రమే. ఆరోగ్యమిత్రలుగా పని చేస్తున్న వారంతా డిగ్రీ, బిఫార్మసీ, ఎంఫార్మసీ, బిఎస్‌సి నర్సింగ్ వంటి ఉన్నత చదువులు చదివిన వారే. నలుగురు సభ్యులున్న ఆరోగ్యమిత్ర కుటుంబం చాలీచాలని జీతంతో ఎలా నెట్టుకురావాలో ప్రభుత్వమే చెప్పాలి. ఎప్పటికైనా ప్రభుత్వం తమను గుర్తిస్తుందని, కనీస వేతనం అమలుతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తుందని ఆరోగ్యమిత్రలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఆరోగ్యమిత్రల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదు. పెద్దపెద్ద నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో మూడు షిఫ్టులుగా కూడా ఆరోగ్యమిత్రలు పని చేస్తున్నారు. రాత్రిపూట విధులు సైతం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్ ద్వారా వేతనాలు చెల్లించే ఉద్యోగులకు కేడర్ నిర్ణయిస్తోంది. సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, అటెండర్ స్థాయి కేడర్ అంటూ మూడు విభాగాలుగా ఉంటుంది. ఆరోగ్యమిత్రలకు ఇప్పటి వరకూ సరైన కేడర్ కూడా నిర్ణయించని పరిస్థితి. తమకు కేడర్ నిర్ణయించి కనీస వేతనం ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆరోగ్యమిత్రలు ఎప్పటి నుంచో కోరుతున్నా పాలకులకు పట్టడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమకు న్యాయం జరుగుతుందని ఆరోగ్యమిత్రలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు పట్టించుకుంటారో.. లేదో వేచిచూడాలి.

ప్రభుత్వ పథకాలు నిలుపుదల

ఆరోగ్యమిత్రలకు అరకొర జీతమిస్తూ ప్రభుత్వ పథకాలను సైతం నిలిపేసిన పరిస్థితి ఉంది. సిఎఫ్ఎంఎస్‌లో జీతాలు ఇవ్వడం ప్రారంభించినప్పటి నుంచి ఆరోగ్యమిత్ర కుటుంబాలను ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా పరిగణిస్తున్న పరిస్థితి ఉంది. దీంతో వీరి కుటుంబాల్లోని పెద్దలకు సామాజిక పెన్షన్లుగానీ, పిల్లలకు అమ్మఒడి వంటి ఏఒక్క ప్రభుత్వ పథకమూ అందకుండాపోయాయి. అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. పిల్లల చదువులు అత్యంత భారంగా మారాయి. నెలకు రూ.15 వేలు జీతంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఒక కుటుంబం బతకడం చాలా కష్టం. అలాంటిది ప్రభుత్వ పథకాలను ఆపేయడం అత్యంత దారుణమని చెప్పొచ్చు. కొత్తగా వివాహం చేసుకున్న ఆరోగ్యమిత్రలకు రేషన్‌కార్డు కూడా రాని పరిస్థితి నెలకొంది. ఆరోగ్యమిత్రలకు ప్రభుత్వ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉంది.

బీమా ప్రచారంతో ఆందోళన..

ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్‌లో అందించే ఆరోగ్య సేవలను బీమా (ఇన్సూరెన్స్) పరిధిలోకి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అదే జరిగితే ప్రయివేటు బీమా కంపెనీల చేతుల్లోకి ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ పథకం వెళ్లే అవకాశం ఉంది. అప్పుడు ఆరోగ్యమిత్రలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంచుతారా, లేక ప్రయివేటుకు అప్పగిస్తారా అనే ఆందోళన ఆరోగ్యమిత్రలను వెంటాడుతోంది. ప్రయివేటుకు అప్పగిస్తే ఎన్నోఏళ్లుగా పని చేస్తున్న సర్వీస్ మొత్తం ఎందుకూ పనికిరాకుండా పోతుంది. అంతేకాకుండా ఉద్యోగభద్రతతోపాటు అనేక సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ఆరోగ్యమిత్రలు ప్రభుత్వ ఆధ్వర్యంలో పని చేసినప్పుడు మాత్రమే రోగులకు సరైన సేవలు అందుతాయి. లేకపోతే వారి సేవలు పూర్తిగా గాడితప్పే ప్రమాదం ఏర్పడనుంది.

1 నుండి భీమవరం పట్టణంలో

క్యారీ బ్యాగులు, డిస్పోజల్ టీ గ్లాసులు నిషేధం

దశలవారీగా జిల్లా అంతటా అమలు - కలెక్టర్ నాగరాణి

సమీక్షిస్తున్న కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం పట్టణంలో క్యారీ బ్యాగ్‌లు, డిస్పోజబుల్ టీ కప్పుల వినియోగం ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి నిషేధిస్తున్నట్లు, దీని అమలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ప్లాస్టిక్ నిరోధానికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణాన్ని ప్లాస్టిక్ ఫ్రీగా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తున్నామన్నారు. తొలి అడుగుగా కలెక్టరేట్లో వాటర్ బాటిల్స్, డిస్పోజబుల్ ప్లేట్స్, టీ గ్లాసుల స్థానంలో స్టీల్ ఐటమ్స్ ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికే పట్టణంలో వినియోగంలో ఉన్న క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ టీ గ్లాసులను ఫిబ్రవరి మొదటి వారం నుండి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని హెచ్చరించారు. వీటికి ప్రత్యామ్నాయంగా 120 మైక్రాన్లులోపు క్యారీ బ్యాగులు లేదా గుడ్డ సంచులు, టీ వినియోగానికి గాజు గ్లాసులు లేదా సిరామిక్ కప్పులను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఫిబ్రవరి మొదటి రోజు నుండి షాపులు, స్టాల్స్‌లో టీముల ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నాయని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై తొలి విడతగా అపరాధ రుసుమును విధిస్తామని స్పష్టం చేశారు. దశలవారీగా జిల్లావ్యాప్తంగా డిస్పోజబుల్ ప్లాస్టిక్ వస్తువులపై ఆంక్షలకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేస్తారని తెలిపారు. వ్యాపారస్తులు స్వలాభం, ప్రజలు సులువైన అనారోగ్య మార్గాలను వీడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో ఏవిధంగా జబ్బులబారిన పడుతున్నామో ప్రత్యేకంగా ఏఒక్కరికీ చెప్పనవసరం లేదన్నారు. క్లాత్ బ్యాగులను కూడా పెద్దఎత్తున తయారు చేసి మార్కెట్లో అందుబాటులో ఉంచడానికి చర్యలు చేపట్టామని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్ఒ మొగిలి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, డిపిఒ అరుణశ్రీ, మెప్మా అధికారి జి.పార్వతి, సంఘ సేవకులు సిహెచ్.కృష్ణంరాజు, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు పాల్గొన్నారు.

కాసులిస్తే.. లెక్క సరిపోతుందా..!

ఆడిట్ అధికారుల తీరుపై ఆరోపణలు వెల్లువ

భీమవరం సబ్ ట్రెజరీ కార్యాలయం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ప్రజలు అష్టకష్టాలు పడి పన్నుల రూపంలో చెల్లిస్తున్న సొమ్ము వివిధ పనులకు వినియోగంలో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తే పట్టుకుని ప్రతి పైసాను ప్రభుత్వానికి జమ చేసేటట్లు చూడాల్సిన ఆడిట్ అధికారుల తీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

భీమవరం సబ్ ట్రెజరీ కార్యాలయ పరిధిలో ఉండి, కాళ్ల, పాలకోడేరు, వీరవాసరం భీమవరం మండలాల పరిధిలో 79 పంచాయతీలు ఉన్నాయి. అయితే ఈ పంచాయతీల్లో పన్నుల వసూళ్లు, జరిగిన అభివృద్ధి పనుల లావాదేవీలను ఆడిట్ అధికారులు స్థానిక భీమవరంలోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఈ నెల 10, 16, 17 తేదీల్లో సీనియర్ అకౌంటెంట్ ఎస్.బాలాజీ, అసిస్టెంట్ అకౌంటెంట్ పరమేశ్వర్‌రెడ్డి, ఆడిటర్ హరి ఆధ్వర్యాన తనిఖీ చేశారు. అయితే ఈ తనిఖీల్లో పలు గ్రామ పంచాయతీల్లో అవకతవకలు జరిగినట్లు వీరు గుర్తించినట్లు సమాచారం. దీంతో ఆడిట్ అధికారుల నేతృత్వాన భీమవరం సబ్ ట్రెజరీ అధికారి ఆయా ఆయా పంచాయతీల అధికారులకు ఫోన్ చేసి మీ పంచాయతీ లావాదేవీల్లో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్లు ఆడిట్‌లో గుర్తించారని, దీనిపై మీరు వారితో మాట్లాడుకుని సెటిల్ చేసుకుంటే మంచిదని చెప్పినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో సంబంధిత పంచాయతీ అధికారులు సదరు అధికారుల వద్దకు వచ్చి తమ అవకతవకలను బయట పెట్టొద్దని కోరగా, అవకతవకల స్థాయిని బట్టి అధికారులు ధర నిర్ణయించి సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తోంది. మరి కొందరైతే తాము అంత ఇచ్చుకోలేమండీ, దీంట్లో తమకు సంబంధం లేదని అంటూ బేరసారాలు జరిపినట్లు, ఆపై కొంత సొమ్ము ముట్టజెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఇదే విషయం కొన్ని పంచాయతీల్లో ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. దీంతో ఆయా పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బంది పంచాయతీల్లో జరిగే అక్రమాలు 'తమకు, ఆడిట్ అధికారులకు కొత్తేమీ కాదు' అని వ్యాఖ్యానిస్తుండటం గమనార్హం. ఆడిట్ అధికారులు వచ్చినప్పుడు వారికి ఇవ్వాల్సిన మామూళ్లు ఇచ్చి అంతా సక్రమంగా జరుగుతున్నట్లు ఆడిట్ చేయించుకోవడం షరా మామూలే అనే ప్రచారమూ ఉంది. అయితే ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన వారి సంగతి తేల్చాల్సిన ఆడిట్ అధికారులే చేతివాటం ప్రదర్శిస్తే ఇక పంచాయతీల్లో అక్రమాలకు అడ్డూఅదుపు ఎలాగని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఆడిట్ అధికారుల తీరుపై, దీనికి సహకరించిన సబ్ ట్రెజరీ అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

నాకు తెలియదు.. మా సిబ్బంది ఫోన్ నెంబర్లు ఇచ్చారంటే

సబ్‌ట్రెజరీ అధికారి వర్మ

ఆడిట్‌లో అవకతవకలపై సబ్ ట్రెజరీ అధికారి వర్మను వివరణ కోరగా పంచాయతీల్లో లావాదేవీలపై ఆడిట్ మా కార్యాలయంలోనే జరిగింది. కొన్ని పంచాయతీల్లో అవకతవకలు జరిగినట్లు తెలిసింది. అవి ఏ పంచాయతీలు అనేది నాకు తెలియదు. ఆయా పంచాయతీ కార్యదర్శుల ఫోన్ నెంబర్లు కావాలంటే మా సిబ్బంది ఇచ్చారు. నేనెవరికీ ఫోన్ చేసి సెటిల్ చేసుకోమని చెప్పలేదు.

సమస్యలు పరిష్కరించాలి

టిప్పర్ లారీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన నిరసన

నినదిస్తున్న టిప్పర్ లారీ ఓనర్స్, వర్కర్స్

భీమవరం: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా టిప్పర్ లారీ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. భీమవరంలో జిల్లా టిప్పర్ లారీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రావూరి రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక పథకాన్ని ప్రారంభించిందన్నారు. స్థానిక టిప్పర్లకు ఒక రేటు, తమకు ఒక రేటు వ్యత్యాసం చూపిస్తున్నారన్నారు. దానివల్ల తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికేతరుల పేరుతో చాలా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. స్థానిక అధికారులు కూడా అక్కడి నాయకులతో కుమ్మక్కై ఇబ్బందులు పాల్జేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా గ్రీన్‌ట్యాక్స్, అదనపు ఛార్జీల తొలగింపు చేపట్టాలన్నారు. తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు అడబాల శ్రీనివాస్, అధ్యక్షులు శిరిగినీడి శ్రీనివాస్, లారీ ఓనర్స్, వర్కర్స్ పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచనలకు ప్రయోగ పోటీలు దోహదం

రాష్ట్రస్థాయి సైన్స్ ప్రయోగ పోస్టర్ ఆవిష్కరించిన డిఇఒ నారాయణ

పోస్టర్‌ను ఆవిష్కరించిన డిఇఒ, నేతలు

ప్రజాశక్తి - భీమవరం

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను, సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించేందుకు ప్రయోగ పోటీలు దోహదపడతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఇవివిఎన్ఎస్ఎస్ బిఎల్.నారాయణ అన్నారు. స్థానిక కలెక్టరేట్లో జనవిజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి సైన్స్ ప్రయోగ పోటీల పోస్టర్‌ను జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఇఒ నారాయణ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభ బయటకు తీసేందుకు ప్రయోగ పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జెవివి జిల్లా అధ్యక్షులు చింతపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ మూఢవిశ్వాసాలకు దూరంగా ఉండాలని, చిన్నప్పటి నుండి విద్యార్థులు ప్రయోగాలను అర్థం చేసుకోవాలన్నారు. ప్రయోగ పోటీలను మూడు అంశాలు సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, సుస్థిరాభివృద్ధి, మూఢనమ్మకాలు శాస్త్రీయ దక్పథం అంశాలలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రామలక్ష్మణరావు, కోశాధికారి మల్లుల శ్రీనివాస్, చెకుముకి జిల్లా కన్వీనర్ రేపాక వెంకన్నబాబు, జెవివి నాయకులు వై.అజయ్‌కుమార్, పి.ఫణిరాజేష్, హెచ్ఎం సాయిరాం, కుమారస్వామి, జి.రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

రజక సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలి

జాయింట్ కలెక్టర్‌కు వినతి

జెసికి వినతి అందిస్తున్న నేతలు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తక్షణమే జిల్లా కలెక్టర్, ఎస్‌పి ఆధ్వర్యాన రజక జిల్లా సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా బృందం జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డికి గురువారం కలెక్టరేట్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా కార్యదర్శి మడక రాజు మాట్లాడుతూ అనేక గ్రామాల్లో రజకుల వృత్తి చెరువులు ఆక్రమణలో ఉన్నాయన్నారు. జిఒ 343 ప్రకారం తమకు వృత్తి చెరువులపై హక్కులు ఉంటాయని, దీని ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రజకులపై కులం పేరిట దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో దోబీ పోస్టులు రజకులకే కేటాయించి తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యండమూరి నాగేంద్ర, శివ, పొలవరపు అర్జునరావు, ఎర్రమల్ల సూర్యనారాయణ, దొడ్డిపట్ల అమ్మిరావు ఉన్నారు.

చిన్నారుల ప్రతిభా పాటవాల వేదిక బాలోత్సవం

నేటి నుంచి తణుకులో పిల్లల సంబరాలు

ప్రజాశక్తి - తణుకు

ఇంటా, బయటా ఆనందం వెల్లివిరిసేది.. ఆహ్లాదం వెల్లువెత్తేది చిన్నారులతోనే. మన కంటి వెలుగు, మన కలల మెరుపు మన పిల్లలే. బాలల ప్రతిభా పాటవాలు, శక్తియుక్తులూ పెరుగుతున్నాయి. కొత్త రకమైన ఆటలు, సినిమాలు, సాంస్కృతిక రూపాలు సైతం సెల్‌ఫోన్లు, ఇంటర్‌నెట్, టీవీల ద్వారా పిల్లలకు అందుతున్నాయి. మరోవైపు ఆటపాటలు, వ్యాయామం, శారీరక శ్రమ తగ్గిపోతున్నాయి. పుస్తకాలతో కుస్తీ, పాఠాలు బట్టీ పట్టడం, హోమ్ వర్క్ యుద్ధం ఇదే బడి పిల్లల జీవితంగా మారింది.

ఉరుకులు, పరుగుల జీవితంలో మానవ సంబంధాలు బలహీనపడ్డాయి. కుటుంబ బంధాలు, స్నేహ భావన కొరవడుతోంది. ప్రస్తుతం పిల్లలు ఎన్ని నేర్చుకున్నా వాటిని ప్రదర్శించేందుకు వేదికలూ, వేడుకలూ పెద్దగా ఉండటం లేదు. ఇళ్లలో పెద్దవారు ఉండకపోవడం, ఉన్నా వారు పిల్లల కోసం తగిన సమయాన్ని కేటాయించకపోవడం వల్ల కథలు, కబుర్ల ద్వారా ధైర్యం, శౌర్యం, ఇతరుల పట్ల సేవాగుణం వంటి వాటి గురించి పిల్లలు తెలుసుకునే అవకాశాలు తగ్గిపోతున్నాయి.

చిన్నారుల్లో విశాల మనస్తత్వం పెరగడానికి, సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి, పిల్లల్లో శాస్త్ర సాంకేతిక పరిశోధనల పట్ల ఆసక్తిని ప్రోత్సహించడానికి, విద్యా సాంస్కృతిక క్రీడాంశాల్లో ఒకేసారి, ఒకేచోట పోటీల నిర్వహణకు వివిధ సంఘాలు, సంస్థలు బాలోత్సవాల నిర్వహణకు పూనుకున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఏలూరు, భీమవరం తదితర ప్రాంతాల్లో బాలోత్సవాల నిర్వహణ ప్రారంభమైంది. తాజాగా తణుకు పట్టణంలోని పలు స్వచ్ఛంద, సేవా, సామాజిక సంస్థలు, విద్యా సంస్థల సహకారంతో ఈ నెల 24, 25 తేదీల్లో తణుకు బాలోత్సవాలు నిర్వహించనున్నారు. 26వ తేదీన బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ఈ రెండు రోజుల్లో సుమారు 2,500 మంది వరకు చిన్నారులు ఈ బాలోత్సవంలో పాల్గొనున్నారు.

బాలల ప్రతిభా పాటవాలు, శక్తియుక్తులు పెరుగుతున్నా, ఆటపాటలు, వ్యాయామం, శారీరక శ్రమ తగ్గుతున్న క్రమంలో వారి ప్రతిభా పాటవాల ప్రదర్శనకు ఒక వేదికను కల్పించాలనే ఉద్దేశంతో ఒకేచోట పలు వేదికలపై పిల్లల సంబరాలను నిర్వహిస్తున్నామని తణుకు బాలోత్సవాల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎల్.నర్సింహరావు, పి.దక్షిణామూర్తి తెలిపారు. 24, 25, 26 తేదీల్లో తణుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 40కిపైగా అకడమిక్, కల్చరల్ అంశాల్లో జరిగే ఈ వేడుకల్లో తణుకు పరిసర ప్రాంతాల్లోని పలు పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ బాలోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ఇళ్ల వెంకటేశ్వరరావు, బొర్రా గోపీమూర్తి, గౌరవాధ్యక్షులుగా శశి విద్యాసంస్థల ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు, ప్రగతి విద్యాసంస్థల ఛైర్మన్ ఎంఎస్ఆర్.ఆంజనేయులు (ప్రగతి రాజా), ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్ఎంవిఆర్ఎం హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ హాజరవుతున్నారని బాలోత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పిఎల్.నర్సింహరావు, పి.దక్షిణామూర్తి తెలిపారు.

అందని యూరియా..!

బహిరంగ మార్కెట్లో అదనపు సొమ్ము వెచ్చించి కొనుగోలు

దాళ్వా రైతులను వెంటాడుతున్న కష్టాలు

ప్రభుత్వ తీరుపై సర్వత్రా ఆగ్రహం

యూరియా కోసం రైతుల పడిగాపులు

ప్రజాశక్తి - నరసాపురం

దాళ్వా సాగు ఆరంభంలోనే సాగునీటి కష్టాలు వెంటాడుతుండగా.. తాజాగా ఎరువుల కొరత అవస్థలూ రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ఆర్‌బికెల ద్వారా రైతుల ముంగిటకే ఎరువులు అందిస్తున్నామని చెబుతున్న పాలకులు క్షేత్రస్థాయిలో దానికి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఆర్‌బికెల ద్వారా ఎరువులు అందించకపోవడంతో రైతులు నరసాపురం, పాలకొల్లులోని ఎరువుల దుకాణాలను రైతులు ఆశ్రయిస్తున్నారు. గురువారం మండలంలోని మల్లవరం లంక గ్రామంలో సొసైటీకి యూరియా లోడు వచ్చింది. ఇక్కడ సార్వా లేకపోవడంతో రైతులు దాళ్వా సాగు చేస్తున్నారు. అయితే రైతుల అవసరాలకు సరిపడగా కాకుండా అరకొరగా యూరియా రావడంతో రైతులకు, అధికారులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. సకాలంలో ఎరువులు అందించకపోతే దాళ్వా సాగు ఆలస్యమై, నీటి ఎద్దటి ఎదుర్కోవావాల్సి ఉంటుందని రైతులు భయపడుతున్నారు. పది బస్తాలు అడిగిన రైతుకు కేవలం రెండు బస్తాలు అందించారు. సొసైటీ ద్వారా అందించే యూరియా బస్తా రూ.270 అందిస్తుండగా, బయట మార్కెట్లో డిమాండ్ ఉండడంతో రూ.330కు కొనుగోలు చేయాల్సిన వస్తుందని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రైతులకు సకాలంలో ఎరువులను అందించే విధంగా చర్యలు చేపట్టాలని పలు గ్రామాలకు చెందిన రైతులు, రైతు నాయకులు కోరుతున్నారు.

పెరుగులంక భూములు పేదలకు పంచాలి: సిపిఎం

పెనుగొండ: సిద్ధాంతం వద్ద గోదావరి మధ్యలో లంక వెంబడి పెరిగిన సుమారు 200 ఎకరాల పెరుగులంక భూములను పేదలకు పంచాలని సిపిఎం డిమాండ్ చేసింది. గురువారం ఆ పార్టీ బృందం గోదావరి పరివాహక ప్రాంతంలోని లంక భూముల్లో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పెరుగులంక భూములను పంచాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాల్లేవని విమర్శించారు. సిద్ధాంతంలో వందలాది నిరుపేద కుటుంబాలకు కాయకష్టం తప్ప సెంటు సాగుభూమి లేని దుస్థితి ఉందన్నారు. ఇటీవల తూర్పుగోదావరి జిల్లా పల్లెపాలేనికి చెందిన కొందరు రైతులు సుమారు 50 ఎకరాల లంక భూమి ఆక్రమించుకుని సాగు చేస్తున్నారన్నారు. 200 ఎకరాలను పేదలకు పంచడం ద్వారా వారి జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి షేక్ పాదుషా, నేతలు కప్పల రత్నరాజు, ఆవుల శ్రీనివాసరావు, గుమ్మడి భాను పాల్గొన్నారు.

మందు చల్లితే కుళ్లిపోయిన నాట్లు

వంకతాలచెరువు కౌలురైతు లబోదిబో

తానేం చేయలేనని ఎరువుల దుకాణ యజమాని నిర్లక్ష్య సమాధానం

ప్రజాశక్తి - ఆచంట

'కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడింది' అనే చందంగా నేడు వ్యవసాయ సాగు పరిస్థితి తయారైంది. ప్రయివేటు ఎరువుల దుకాణం నుంచి తీసుకొచ్చి చల్లిన మందు వికటించడంతో నాట్లు ఎండిపోయిన ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. మండలంలోని ఆచంట పంచాయతీ పరిధి వంకతాలచెరువు గ్రామానికి చెందిన గుబ్బల సోమేశ్వరరావు ఎకరం 10 సెంట్లు కౌలుకు తీసుకుని సాగు చేశారు. ఈ నేపథ్యంలో నాట్లు వేసిన రెండు రోజులకే గుళికలు కలిపి ఒక మందు చల్లమని ఆచంటలోని ఎరువుల దుకాణ నిర్వాహకులు సోమేశ్వరరావుకు ఇచ్చారు. అయితే ఆ మందు చల్లిన కొద్దిసేపటి నుండి నాట్లు మాడి కుళ్లిపోవడం ప్రారంభమైంది. దీంతో తల్లడిల్లిన కౌలురైతు సదరు ఎరువుల దుకాణం వద్దకు వెళ్లి విషయం చెప్పినా.. 'చూద్దాం.. కంగారుపడకు, కంపెనీ సోమేశ్వరరావు మరోసారి ఎరువుల దుకాణం వద్దకు వెళ్లి అడగ్గా 'తానేమీ చేయలేనని, నీకు చేతనైంది చేసుకో' అనడంతో ఆ కౌలు రైతు తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి దుకాణదారునిపై తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని సోమేశ్వరరావు కోరుతున్నాడు.

నాట్లు కుళ్లిపోయిన పొలంలో కౌలురైతు సోమేశ్వరరావు

పంచాయతీ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజరామ్మోహన్‌రాయ్

ప్రజాశక్తి - భీమవరం

పంచాయతీ కార్మికులకు వేతనాలతో పాటు సౌకర్యాలు కూడా కల్పించాలని పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక సిఐటియు కార్యాలయంలో సంఘం జిల్లా సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంటి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రభుత్వాలు పాలకులు మారుతున్న పంచాయతీ కార్మికుల స్థితిగతులు జీవితాల్లో పరిస్థితులు మారడం లేదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ గ్రామాల్లో పంచాయతీ కార్మికులకు వేతన బకాయిలు పెరుగుతున్నాయని, నెల తరబడి వేతనాలు ఇవ్వకపోతే పంచాయతీ కార్మికులు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. ఒక పక్క పంచాయతీల్లో నిధులు గోల్మాల్ అవుతున్న విషయం బహిర్గతమవుతున్నా, మరోపక్క పంచాయతీ కార్మికులు ఆకలితో అలమటిస్తున్న విషయాలు కనపడకుండా జిల్లా అధికారులు వ్యవహరించడం దారుణమని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.ఆంజనేయులు, సిఐటియు జిల్లా నాయకులు ఇంజేటి శ్రీనివాస్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

రావిపాడులో బల్లకట్టు సందర్శన

పెంటపాడు:పెంటపాడు మండలం రావిపాడు గ్రామంలో ఎన్నికల హామీలో భాగంగా బెండ్లపాలెం కాలనీ వాసులు రాకపోకలు సాగించేందుకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన బల్లకట్టును గురువారం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ సందర్శించారు. త్వరగా వంతెనను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని అక్కడ అధికారులను ఆదేశించారు. తొందరలోనే ప్రభుత్వ అధికారులచే బల్లకట్టును ప్రారంభిస్తామని తెలిపారు. ఈ బల్లకట్టు ఏర్పాటు చేయడంతో బెండ్లపాలెం గ్రామస్తులు, విద్యార్థులు ఎంఎల్ఏకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ములగాల శివ, ద్వారబంధం సురేష్, శీలంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీనుకు ఎంఎల్ఎ పరామర్శ

గణపవరం:గణపవరం జనసేన నాయకులు ముత్యాల శ్రీను ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడడంతో గురువారం ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు శ్రీను ఇంటికి వెళ్లి పరామర్శించారు. గాయపడిన శ్రీను మాట్లాడుతూ ఆందోళన చెందొద్దని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

ఫెర్రీ వేలం పాట రూ.3.13 కోట్లు

నరసాపురం:మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. మాధవాయిపాలెం ఫెర్రీ వేలంపాట 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రారంభపాట ధర రూ.3.13 కోట్లుగా నిర్ణయించారు. మూడేళ్ల తలసరి ఆదాయాన్ని లెక్కగట్టి రూ.3.13 కోట్లు రేవు పాటను నిర్ణయించారు. జాయింట్ యాక్షన్ కమిటీ నిబంధనల్ని జిల్లా అధికారులకు నివేదిస్తామని, జిల్లా అధికారుల నుండి అనుమతి రాగానే రేవు పాటకు నోటిఫికేషన్ జారీ చేస్తామని ఎంపిడిఒ ఎస్.రామకృష్ణంరాజు తెలిపారు. ప్రస్తుత సంవత్సరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.2,97,83,217 పాటదారుడు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సమావేశంలో నరసాపురం, సఖినేటిపల్లి ఎంపిడిఒలు మైబలత్తుల సోని, మల్లికార్జునరావు, నరసాపురం జెడ్పిటిసి రాధాకృష్ణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం:ఉండి 220 కెవి సబ్‌స్టేషన్‌లో ఓవర్ హాలింగ్ నిమిత్తం నరసాపురం డివిజన్లో ఈ నెల 23వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 25వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ సబ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అవసరం రీత్యా విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ కె.మధుకుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మొగల్తూరు, యలమంచిలి, వీరవాసరం, పాలకొల్లు, నరసాపురం మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మొగల్తూరు : విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ డిఇఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.నరసింహమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎస్ఎల్ఎన్ స్కూల్లో తనిఖీ

నరసాపురం:పట్టణంలోని 18 వార్డు రాయపేటలో మున్సిపల్ ఎస్ఎల్ఎన్ ఎలిమెంటరీ స్కూల్‌ను గురువారం సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసింది. సామాజిక తనిఖీ బృందంలో సభ్యులు ఎం.గోవిందరావు, కె.వెంకటేశ్వరరావు, ఎన్.వి.నారాయణ పాఠశాల ఆవరణలోని వంట గది, భోజనశాల, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలు, వంట చేసే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పిల్లలు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల ప్రదర్శనను వారు తిలకించారు. అనంతరం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ వి.కరుణకుమారి, ప్రధానోపాధ్యాయులు ఎం.సుధీర్‌బాబు పాల్గొన్నారు.

డ్రైవర్లకు వైద్య పరీక్షలు

పాలకొల్లు :డ్రైవర్లు తమ వాహనాల ఆరోగ్యంతోపాటు, తమ ఆరోగ్యం గురించి కూడా శ్రద్ధ వహించాలని పాలకొల్లు రవాణా శాఖ అధికారి ఎ.వెంకటేశ్వరరావు కోరారు. పాలకొల్లు లయన్స్ సహకారంతో రవాణా శాఖ డ్రైవర్లకు కంటి, ఆరోగ్య వైద్య శిబిరాలు గురువారం నిర్వహించారు. 36వ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా రహదారి భద్రత, శ్రద్ధ అంశంపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ ఎ.సత్య ఫణీశ్, ఎన్.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

పిఎం సూర్యఘర్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పిఎం సూర్య ఘర్ పథకంతో విద్యుత్ వినియోగదారులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.మధుకుమార్ అన్నారు. మొగల్తూరులోని పంచాయతీ కార్యాలయంలో సోలార్ విద్యుత్తుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకునేందుకు ప్రభుత్వం రాయితీ కూడా కల్పిస్తున్నదని, విద్యుత్ వినియోగదారులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.ఓంకారం, సిబ్బంది ఉన్నారు.

మాధవనాయుడుకు జానకీరామ్ పరామర్శ

నరసాపురం:మాజీ ఎంఎల్ఎ బండారు మాధవ నాయుడు తండ్రి సరిపల్లి మాజీ సర్పంచి బండారు ప్రతాప్ నాయుడు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం మాజీ ఎంఎల్ఎ కొత్తపల్లి జానకీరామ్, కొత్తపల్లి బుజ్జి సరిపల్లిలో మాధవ నాయుడుని పరామర్శించారు. కార్యక్రమంలో బండారు పటేల్ నాయుడు, రేఖపల్లి సురేష్ పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపులు ఏర్పాటు

మొగల్తూరు:మండలంలో ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేశామని ఎంపిడిఒ సిహెచ్ త్రిశూలపాణి తెలిపారు. గురువారం ఆధార్ క్యాంపులను ఆయన సందర్శించారు. మండలంలోని మొగల్తూరు కొత్తపాలెం, కెపిపాలెం సౌత్, జెట్టిపాలెం, రామన్నపాలెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. మొదటి విడతగా ఈ నెల 21 నుండి 24 వరకూ, రెండో విడతగా 27 నుండి 30వ తేదీ వరకూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాలు నిర్వహిస్తున్నామన్నారు.

అక్రమంగా బొండు మట్టి, ఇసుక తరలిస్తే కేసులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ఆచంట:మండలంలో ఎక్కడైనా బొండు మట్టి, ఇసుకను అక్రమంగా రవాణా జరగకుండా 24 గంటలు క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తహశీల్దార్ జి.కనకరాజు తెలిపారు. ప్రజాశక్తిలో అక్రమంగా బొండు మట్టి తరలింపు శీర్షికన వచ్చిన కథనానికి అధికారులు స్పందించి అయోధ్యలంకలో గురువారం తనిఖీలు నిర్వహించారు. అయోధ్యలంకకు చెందిన బర్రె రామచంద్రమూర్తి, బద్దే ప్రకాష్ ఇంటి నిర్మాణం బేస్మెంట్ పూర్తి చేసుకున్న నిమిత్తం సుమారు 5 యూనిట్లు అక్రమంగా తరలించినట్లు తనిఖీల్లో తేలినట్లు తెలిపారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

పాడి పశువులకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పాడి రైతులకు మందులు అందజేస్తున్న సర్పంచి చంద్రిక

పాడి పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని జగన్నాథపురం గ్రామ సర్పంచి ఉండ్రాజవరపు చంద్రిక సూచించారు. మండలం జగన్నాథపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశుఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరు పశువైద్యాధికారి వి.సునీల్‌కుమార్ మాట్లాడుతూ పశువులకు సకాలంలో నట్టల నివారణ మందు, టీకాలు వేయించాలన్నారు. అనంతరం 112 పశువులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సువర్ణరాజు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తణుకు రూరల్ : ఇరగవరం మండలం సూరంపూడి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. రేలంగి పశు వైద్యాధికారి పివిఎన్‌టివి.ప్రసాద్ పశువులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరం ద్వారా 120 పశువులను పరీక్షించారు. 50 గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. 150 కోళ్లకు పాముల మందులు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోళ్ల పద్మావతి, టిడిపి నాయకులు మట్టపర్తి రాము, బోళ్ల సత్యనారాయణ, రేలంగి పశువైద్యశాల సిబ్బంది గణపతి పాల్గొన్నారు.

మొగల్తూరు:ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ జవహర్ హుస్సేన్ పాడి రైతులకు సూచించారు. మండలంలోని రామన్నపాలెంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరం, దూడల ప్రదర్శనను సర్పంచి బందెల ఎలీషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ జవహర్ హుస్సేన్ మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకుని పాడిని అభివృద్ధి చేయాలన్నారు. బహువార్షిక పశుగ్రాసాలను ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా పాడి రైతులకు అందిస్తోందన్నారు. ఈ శిబిరంలో 978 పశువులను పరీక్షించి వాటికి చికిత్స అందించారు. 35 దూడలకు, 30 మేకలకు నట్టల నివారణ టీకాలు వేశామన్నారు. ఈ శిబిరంలో పశు వైద్యాధికారులు వై సుధాకర్, గొట్టేముక్కల నీలిమ, ఇంజెటి సురేంద్ర పశువులను పరీక్షించి పలు సూచనలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు గ్రామస్తులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు

ప్రజాశక్తి - గణపవరం

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజును ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం పిప్పరలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ల అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేసి కేక్ కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఇ.రామకృష్ణంరాజు, పాల్గొన్నారు.

ఉండి : యువగళం పాదయాత్రతో టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చి తండ్రికి తగ్గ తనయుడని నిరూపించారని ఉండి డీసీ ఉపాధ్యక్షుడు మంతెన సాయి లచ్చిరాజు, మాజీ జడ్పిటిసి కాగిత మహంకాళి అన్నారు. లోకేష్ పుట్టిన రోజును టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, గ్రామ అధ్యక్షులు కాగిత బుజ్జి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేశారు. నాయకులు కరిమెరక శ్రీను, సత్యనారాయణ, పెద్దింటి బాబు, కర్రి శ్రీను పాల్గొన్నారు.

తణుకు : కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలకమైన పాత్ర వహించిన వ్యక్తి నారా లోకేష్ అని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అని అన్నారు. లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం, అత్తిలి టిడిపి కార్యాలయం మంచిలి గ్రామంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడారు. లోకేష్ భవిష్యత్తులో ఎన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : రాజకీయంగా పరిణితి చెందిన నాయకుడు మంత్రి నారా లోకేష్ అని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. లోకేష్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా కూటమి నాయకులతో కేక్ కట్ చేసి అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. కార్యక్రమంలో బొలిశెట్టి రాజేష్, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - ఆకివీడు

స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు మరువలేనివని, యువత వారి సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని దుంపగడప వివి గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.సుజాత అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం దుంపగడప వివి గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోస్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ బోస్ దేశానికి ఎన్నో సేవలందించారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.ఆనంద్‌కుమార్, చరిత్ర అధ్యాపకురాలు ఎస్.జ్యోతి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

భీమవరం : ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 జయంతి వేడుకను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో భీమవరం పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర బోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు దండు శ్రీనివాస్ రాజు చంద్రబోస్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంకా కృష్ణమూర్తి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విద్యార్థి దశ నుండి రాజకీయ ఉద్యమాల్లో ఉన్నారన్నారు. కార్యక్రమంలో మధుబాబు, శ్రీనివాసరాజు, వనమయ్య, వెంకటపతిరాజు శ్రీనివాసు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : స్థానిక జనసేన కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి రాజేష్, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, అడబాల నారాయణమూర్తి, సురేష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఉండి : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను పాందువ్వలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిఎస్ఎన్.రాజు, సుభాష్ చంద్రబోస్ యూత్ సభ్యులు నాగేంద్ర కుమార్ మాట్లాడారు. విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు.

నరసాపురం: పట్టణంలోని 18 వార్డు రాయపేటలో మున్సిపల్ ఎస్ఎల్ఎన్ ఎలిమెంటరీ స్కూల్లో సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. తొలుత ఉపాధ్యాయులు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎం.సుధీర్ బాబు మాట్లాడారు.

త్వరలో ఆచంటలో డయాలసిస్ కేంద్రం

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ

ప్రజాశక్తి - ఆచంట

ఆచంటలో రూ.కోటితో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. గురువారం ఆచంట వేమవరంలో రూ.3 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ బాలుర వసతిగృహాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామమైన ఎ.వేమవరంలో 300 మంది విద్యార్థులకు సరిపడా వసతి గృహానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణను ఆయన అభినందించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పార్లమెంటు పరిధిలో అన్ని నియోజకవర్గాల అభివృద్ధికీ తాను శక్తి వంచన లేకుండా కేంద్రం నుంచి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నానని తెలిపారు. త్వరలో ఆచంట నియోజకవర్గంలో పలు గ్రామాల్లో సామాజిక భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా కూడా తమ ప్రభుత్వం అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడకుండా పనులు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న వసతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు, జెడ్‌పిటిసి సభ్యుడు ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపిపి దిగుమర్తి సూర్యకుమారి, సర్పంచి జక్కంశెట్టి చంటి పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

CHELLABOINA DURGA PRASAD అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది.08-05-2017న R0732794 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసారు. సదరు పాస్ పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ది.10-01-2025న నరసాపురం పట్టణంలోని మెయిన్‌రోడ్డుకు వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

CHELLABOINA DURGA PRASAD
S/o. Chellaboina Chandrasekhar
D.No. 16-1-83, Merakagudem, Rustumbada
Narasapuram -534275, W.G.Dt., A.P.

కూటమితోనే పేదల సొంతింటి కల సాధ్యం : మంత్రి నిమ్మల

పాలకొల్లు :పేదలకు సొంతింటి కల కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, మిగిలిన ఇళ్ల పనులు పూర్తిచేసి పేదలకు అందించి గృహ ప్రవేశాలు చేయిస్తామని జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం రాత్రి టిడ్కో గృహవాసులు మంత్రి రామానాయుడుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్‌టిఆర్ ఇళ్ల ప్రధాన గేటు నుంచి పాలకొల్లు లాకులు వరకూ రూ.6 లక్షలతో కొత్తగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను మహిళలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాలు గత ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయలేక పోయిందన్నారు. వీధి దీపాలను ఏర్పాటు చేయలేదని, అర బస్తా సిమెంటు గాని ఒక్క రూపాయి పని నోచుకోలేదని వారి రంగులు మాత్రం వేసుకున్నారని అన్నారు. పనులు పూర్తిచేసి గృహ ప్రవేశాలు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ బి.విజయసారథి, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు పాల్గొన్నారు.

జీవన ఎరువులపై రైతులకు శిక్షణ

నరసాపురం:కృషి విజ్ఞాన కేంద్రం ఉండి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నవరసాపురంలో జీవన ఎరువులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ.అనిల్ కుమారి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాల గురించి సేంద్రియ వ్యవసాయం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్స్యశాఖ శాస్త్రవేత్త శ్రీనివాసరావు, డాక్టర్ పి.వినయ లక్ష్మి మాట్లాడారు. రైతాంగం పూర్తిగా రసాయన ఎరువుల మీద ఆధారపడకుండా జీవన ఎరువులు వాడినట్లయితే సాగు ఖర్చు తగ్గించుకొని నేలను ఆరోగ్యవంతంగా ఉంచవచ్చని సూచించారు. అనంతరం ఎస్‌సి రైతులకు ఉచితంగా జీవన ఎరువులను అధికారులు అందించారు. కార్యక్రమంలో సర్పంచి ఈదా జగజ్జీవన్ రావు, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రకృతి పాల్గొన్నారు.

దుంపగడపలో త్వరలో వృత్తి నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి - ఆకివీడు

మండలంలోని దుంపగడప వివి.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అనుబంధంగా ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రం ద్వారా త్వరలో 2005లో శిక్షణా నైపుణ్య కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రణాళిక అభివృద్ధి విభాగం కార్యదర్శి డాక్టర్ పి.బలరాం ప్రతాప్ కుమార్ తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్స్, మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ అందిస్తారని తెలిపారు. ఈ రెండు కోర్సులకు కాలపరిమితి మూడు నెలల కాలం అని, డేటా ఎంట్రీ శిక్షణకు 10వ తరగతి పాస్ అయినవారు, టైలరింగ్ 5వ తరగతి పాస్ అయినవారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు నేరుగా కళాశాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు 8688594244 నంబర్లను సంప్రదించవచ్చని చెప్పారు. శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ప్రభుత్వ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం మరో 15 రోజుల్లో ప్రారంభమవుతుందని తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE 1 ADDITIONAL DISTRICT JUDGE AT VIZIANAGARAM
M.O.P.NO.44/2024

Between:
Ruknana Satyam ......Petitioner
And:
Durgasu Siva @ Durgase Shiva and Others ......Respondents
To
The Respondent
Durgasu Siva @ Durgase Shiva, S/o late Ramu, Hindu, aged about 40 years, driver cum owner of Van bearing No.AP 05 V 7455, residing at Door No.9-2-150, Sivalayam Street, Tadepalligudem Village and Mandal, West Godavari District.

Take notice that the above petition filed by the petitioner under section 166 of M.V.Act for grant of compensation and the said case is stands posted **10-02-2025 at 10:30 A.M** before the above Court for your appearance, failing which the matter will be decide in your absence.

G.V.Naidu
Advocate for the Petitioner
Therlam Village & Mandal,
Vizianagaram Dist

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 33/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
మిద్దే సాయిలక్ష్మి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు
సమన్స్ టు:
D-1: మిద్దే సాయిలక్ష్మి, W/o. గోపాలరావు, డోర్ నెం. 7-15, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 151/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
తోలేటి ప్రసాదరావు అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు
సమన్స్ టు:
D-1: తోలేటి ప్రసాదరావు, S/o. నర్సింహరావు, డోర్ నెం. 5-7/3, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 83/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వేముల సావిత్రి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు
సమన్స్ టు:
D-1: వేముల సావిత్రి, W/o. లక్ష్మణరావు, డోర్ నెం. 4-115, 4వ బ్లాకు, గగ్గిపర్రు, అడవిపాలెం, H/o కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల లక్ష్మణ, S/o. మోహనరావు, డోర్ నెం. 4-115, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 233/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
మెట్ల జయలక్ష్మి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు
సమన్స్ టు:
D-1: మెట్ల జయలక్ష్మి, W/o. వేణుగోపాలరావు, డోర్ నెం. 4-65, 4వ బ్లాకు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 307/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
కట్టా వెంకటలక్ష్మి అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు
సమన్స్ టు:
D-1: కట్టా వెంకటలక్ష్మి, W/o. వెంకటరావు, డోర్ నెం. 4-112, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 351/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
కట్టా రంగారావు అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు
సమన్స్ టు:
D-1: కట్టా రంగారావు, S/o. కృష్ణమూర్తి, డోర్ నెం. 3-75, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల రాము, S/o. మోహనరావు, డోర్ నెం. 4-120, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 147/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వెలగన శివ శంకర్ అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు
సమన్స్ టు:
D-1: వెలగన శివ శంకర్, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 5-7/1, 4వ బ్లాకు, కొంతేరు, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల వెంకటరత్నం గాంధి, S/o. మోహనరావు, డోర్ నెం. 4-118, 4వ బ్లాకు, కొంతేరు, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 27-01-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 23-12-2024 సెల్: 98662 59514